# ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

(మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్)

కేంద్ర కార్యాలయము: 7-1-72,73,74, గాయత్రి టవర్స్, తాహసీల్ చౌరస్తా, జగిత్యాల, జగిత్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం

## ప్రకటన

Ref: GB/ELE/005/2020. Date: 27-05-2020

విషయము: ఎన్నికలు - ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., జగిత్యాల - బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ యొక్క ఎన్నికల నిర్వహణ - డెలిగేట్ నియామకము - గురించి.

సందర్భము: ఎన్నికల నోటిఫికేషన్ తేదీ: 27-05-2020.

***

పై సంధర్భమును అనుసరించి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., జగిత్యాల, జిల్లా: జగిత్యాల యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క ఎన్నికల నిర్వహణ నిమిత్తమై అర్హులైన ఓటర్ల తుది జాబితాను ప్రకటించుటకై, బైలా నం. 22.4.సి. ప్రకారము వ్యక్తిగత సభ్యులు కానటువంటి, అనగా బ్యాంకు యందు ఆర్డినరీ సభ్యత్వం కలిగిన, ఏదైనా సంస్థగానీ, కంపెనీ గానీ, లేదా ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టానికి లోబడి పనిచేస్తున్న బాడీ కార్పోరేట్‌లు గానీ, ప్రభుత్వం గానీ, ఆయా సంస్థల యొక్క భాగస్వామ్యులు లేదా డైరెక్టర్లు లేదా అధికారులలో ఒకరిని అట్టి సంస్థ తరపున డెలిగేట్‌గా, బ్యాంకు యొక్క జనరల్‌బాడీ యందు పాల్గొని ఓటువేయుటకు డెలిగేట్‌గా నియమించవలెను.

కావున తేదీ: 27-05-2020 న బ్యాంకు యొక్క ఆర్డినరీ సభ్యుల జాబితాను ప్రకటించడమైనది. ఇట్టి జాబితాయందు గల పైన తెలిపి వ్యక్తిగత సభ్యులు కాని సంస్థలు వారివారి సంస్థల తరపున తేదీ: 28-06-2020న జరుగబోవు బ్యాంకు యొక్క జనరల్‌బాడీ సమావేశము యందు పాల్గొని పాలకవర్గసభ్యుల ఎన్నికలలో ఓటువేయుటకు డెలిగేట్‌లను నియమించి, ఇందువెంట జతపరచిన అప్లికేషన్ ప్రకారంగా డెలిగేట్‌ల యొక్క సమాచారమును, డెలిగేట్ యొక్క ఏవేని రెండు ఐడెంటిటీ డాక్యుమెంట్లతో తేదీ: 02-06-2020 లోపు బ్యాంకు పనిదినములలో, ఈ క్రింది పనివేళలలో అనగా ఉ॥ 10.00 గంటల నుండి మధ్యాహ్నము 1.00 గంటల వరకు మరియు మధ్యాహ్నము 2.00 గంటల నుండి సాయంత్రము 3.00 గంటల వరకు బ్యాంకు యొక్క కేంద్ర కార్యాలయము, జగిత్యాల యందు, రిటర్నింగ్ అధికారి గారికి లేదా ఆథరైజ్డ్ అధికారి గారికి సమర్పించుటకై కోరనైనది. పై గడువు తదుపరి ఎలాంటి డెలిగేట్ నియామకము సమాచారము స్వీకరించబడదని తెలియజేయనైనది.

పైన తెలిపిన గడువు తేదీ వరకు వచ్చిన డెలిగేట్‌ల నియామక సమాచారము ప్రకారము తుది ఓటరు జాబితా ప్రకటించబడతుందని, గడువు తేదీ లోగా డెలిగేట్‌ల నియామకము సమాచారము ఇవ్వని సంస్థల యొక్క డెలిగేట్‌లు లేని కారణంగా ఆయా సంస్థలు ఓటు వేయుటకు అనర్హులుగా ప్రకటించడమవుతుందని తెలియజేయడమైనది.

GAYATRI BANK

రిటర్నింగ్ అధికారి

Asst. Registrar/Returning Officer

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

The Gayatri Co-op. Urban Bank Ltd.

జగిత్యాల.

**దీని ప్రతులు:**

మేనేజర్/ఇన్‌చార్జ్, ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., హెడ్ ఆఫీస్, జగిత్యాల, జమ్మికుంట, కోరుట్ల, వేములవాడ, కరీంనగర్, మంచిర్యాల, నిజామాబాద్, మెట్‌పల్లి, హన్మకొండ, ధర్మారం, సిద్దిపేట, సిరిసిల్ల, రాయికల్, కామారెడ్డి, దిల్‌సుఖ్‌నగర్, ఆర్మూర్, ధర్మపురి, నిర్మల్, హుస్నాబాద్, బోడుప్పల్, మీర్‌పేట్, భీమవరం మరియు శ్రీరాంపురం శాఖల కార్యాలయ నోటీస్ బోర్డులపై అతికించుటకై సమర్పించనైనది.